క్లుప్తంగా

కుంభాభిషేక పూజలో ఎమ్మెల్యే



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం కుంభాభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు. హోమ, అభిషేక పూజలను వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వేదపండితులు ఆయనకు దర్శనభాగ్యం కల్పించి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో అర్చకులు సుధాకర్ గురుక్కుల్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు నాలుగు వినతులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నాలుగు వినతులు అందినట్లు నగర కమిషనర్ అరుణ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు, సహాయ కమిషనర్ గోవర్ధన్ స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ప్లానింగ్ విభాగం -3, ఇంజినీరింగ్ -1 చొప్పున మొత్తం నాలుగు వినతులు అందాయి. వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంహెచ్వో లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 18 ఫిర్యాదులు



బాధితుల సమస్యలు వింటున్న డీఎస్పీ శ్రీనివాసమూర్తి

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ఆర్మూడు రిజర్వు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు స్పందనకు 18 ఫిర్యాదులు అందాయి. చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ఇంటి తగాదాలు, మోసం, కుటుంబ తగాదాలు, దంపతుల మధ్య వేధింపులు, భూ సమస్యలు, ఆస్తి గొడవలు ఉన్నాయి. పలు ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో డీఎస్పీ వీడియో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. స్పందనలో వచ్చే వినతులపై ప్రాధాన్యతతో విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.


స్పందన అర్జీలను పరిష్కరించండి

చిత్తూరు రూరల్: స్పందన అర్జీలను సకాలంలో పరిశీలించి పరిష్కరించేలా చూడాలని తహసీల్దార్ మురళీ మోహన్ ఆదేశించారు. చిత్తూరు నగరంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇంటి స్థలం, భూమి, దారి, మ్యుటేషన్ తదితర సమస్యలపై వినతులు వచ్చాయి. వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వీఆర్‌ఓలకు సూచించారు.

సొసైటీ అభివృద్ధికి కృషి

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా పోస్టల్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల కో–ఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆ సొసైటీ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఆ సొసైటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 70వ భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో సహకారశాఖ చిత్తూరు డీసీఓ బ్రహ్మానందరెడ్డి, డీఎల్‌సీఓ సూపరింటెండెంట్ మహమ్మద్ రఫీ, నాయకులు దండపాణి, శ్రీనివాసులరాజు పాల్గొన్నారు.


దారి సమస్య పరిష్కరించండి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతులు

పూతలపట్టు: దారి సమస్యను పరిష్కరించాలని మండలంలోని దొమ్మాండ్లపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం స్పందనలో తహసీల్దార్ విజయభాస్కర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామస్తులు పొలాలకు, పోలవరం, నడింపల్లి, వెంకటాపురం, గడ్డంవారిపల్లి, మిట్టూరు నుంచి వెళ్లే దారి రైతుల పొలాల్లో ఉందని తహసీల్దార్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ సమస్యను పరిష్కరించాలని మండల సర్వేయరుకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



డిపో మేనేజర్‌ను కలిసిన నూతన కమిటీ సభ్యులు

చిత్తూరు రూరల్: చిత్తూరు వన్‌డిపో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యావర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు రవి సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వన్ డిపో అధ్యక్షులుగా మన్యం, కార్యదర్శిగా రజిని, అడ్వైజర్‌గా కేఎం రత్నం, కార్యనిర్వహణ సభ్యులుగా మధుసూదన్, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను డిపో మేనేజర్‌కు పరిచయం చేశారు. కార్యక్రమంలో టీ.ఎన్ స్వామి, జయప్రకాష్, రూబన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనన్నే రావాలి

- చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- ముమ్మరంగా సాగుతున్న 'వై ఏపీ నీడ్స్ జగన్'
- వైఎస్సార్‌సీపీ జెండాల ఆవిష్కరణ



చిత్తూరు: సంజయ్‌గాంధీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్: ప్రజలు మళ్లీ అధికారంలోకి జగనన్న రావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని సంజయ్‌గాంధీనగర్‌లో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడారు. 6వ డివిజన్ సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ ప్రాంతవాసులకు డీబీటీ, నాన్‌డీబీటీ కింద రూ.12 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మైనారిటీ వర్గాలకు పదవులు ఇచ్చి వారిపై ఉన్న చిత్తశుద్ధిని జగనన్న తెలియజేశారన్నారు. వారితోపాటు ప్రభుత్వం అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోరాదన్నారు. ఎన్నికల సమయం సమీపి స్తుండడంతో వారు కపటప్రేమ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు టిమ్ము, కార్పొరేటర్ అస్గర్‌బాను, నాయకులు చాన్‌బాషా, బబ్లూ, గులాబ్, విఠల్‌రెడ్డి, కార్తీక్, రవి, మహేష్, దేవా, ఉమాపతి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

బంగారుపాళెం: ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాధ్యమని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కూర్మాయిపల్లె గ్రామ సచివాలయం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందించిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు ఏ మేరకు లబ్ధి చేకూరిందనే వివరాలను బోర్డులు ఏర్పాటు చేసి తెలియజేస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్ మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూర్చిన మేలు, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూర్మాయిపల్లె, చిల్లగుండ్లపల్లె సర్పంచులు హేమలత, దీప, ఎంపీటీసీ సభ్యుడు హిందుశేఖర్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ దుర్గాప్రసాద్‌తోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మాధవరంలో..

యాదమరి: రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే జగనన్నే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ సురేష్‌బాబు తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సోమవారం మండలంలోని మాధవరంలో నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ సురేష్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రభుత్వ పథకాల వివరాలను వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందించామన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించి జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ఐరాల: రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిగరపల్లె గ్రామ సచివాలయంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే జగనన్న లక్ష్యం

పూతలపట్టు: రాష్ట్రాభివృద్ధే జగనన్న లక్ష్యమని వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి అన్నారు. మండలంలోని తేనేపల్లి సచివాలయ పరిధిలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ సర్పంచ్ రాధ, వైస్ సర్పంచ్ నందగోపాల్, సర్పంచ్ చిట్టెమ్మ, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, వైస్‌ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు దొరస్వామిరెడ్డి, ఎంపీడీఓ గౌరి పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదలకు మేలు

గుడిపాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. 189 కొత్తపల్లెలో సోమవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి, అక్కడి ప్రజలకు సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల బోర్డు డిస్‌ప్లేను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కారిమేఘన్, సంపత్, పెరిల్లా, రజినీకాంత్, సాయిక్రిష్ణ, శిలంబరసన్, గుండుసాయి, రవీంద్రారెడ్డి, డానియల్, సుధాకర్ నాయుడుతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

తవణంపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతోందని, జెడ్పీటీసీ సభ్యులు భారతి తెలిపారు. మండలంలోని పల్లెచెరువు సచివాలయంలో సోమవారం 'వై ఏపీకి నీడ్స్ జగన్' అనే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు సి.హరిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, పార్టీ నాయకులు సుజిత్‌రెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, మధుకుమార్, రాజశేఖర్ రెడ్డి, డేవిడ్, సుధాకర్, హరీష్, పాలాక్షిరెడ్డి, జగన్నాథరెడ్డి, భాస్కర్‌నాయుడు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



ఐరాల: బోర్డును ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి



యాదమరి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సురేష్



పూతలపట్టు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



బంగారుపాళెం: కూర్మాయిపల్లెలో ప్రచారం



గుడిపాల: పార్టీ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే



తవణంపల్లె: మాట్లాడుతున్న జెడ్పీటీసీ భారతి

గ్రంథాలయాలు.. ఆధునిక దేవాలయాలు





బంగారుపాళెం: విజేతలతో సర్పంచ్ ఉమాదేవి, ఐరాల: బహుమతులిస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు

ఐరాల: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, విద్యార్థులు ప్రతి రోజూ గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు, దినపత్రికలు చదివినట్లయితే విషయ పరిజ్ఞానం పెరుగుతుందని సర్పంచ్ శ్రీనివాసులు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోమల తెలిపారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి సుజాత ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో విజేతలకు సోమవారం వారు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలే కాకుండా అందుబాటులోని గ్రంథాలయాలు సందర్శిస్తూ పఠనాసక్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎర్రయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంచుకోవాలి

బంగారుపాళెం: గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సర్పంచ్ ఉమాదేవి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయాధికారి శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, హెచ్‌ఎం ధనుంజయరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోండి

పూతలపట్టు: పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని గ్రంథాలయ ఛైర్మన్ మధుబాల అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పూతలపట్టులోని జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన ముగింపు సభకు హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అనంతరం వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోండి



మార్కెట్ పరిసరాలను పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: నగరంలోని మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని కమిషనర్ అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ సోమవారం ఉదయం ఎన్టీఆర్ బస్టాండ్‌లోని కూరగాయల మార్కెట్, పాత కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయల మార్కెట్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మార్కెట్లలో జనం తిరిగే ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలన్నారు. కమిషనర్ పలువురు దుకాణదారులతో స్వయంగా మాట్లాడారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయవద్దని, దుకాణాల వద్ద డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసుకుని అందులో వేయాలన్నారు. వీటిని పారిశుధ్య కార్మికులకు అందివ్వాలని చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని అవగాహన కల్పించారు. కమర్షియల్ ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం అంశాలపై దుకాణదారులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ చేపల మార్కెట్లోని దుకాణాలను తనిఖీ చేశారు. నాణ్యమైన చేపలనే వినియోగదారులకు విక్రయించాలని, చేపలను విక్రయించే ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

గ్రామీణులకు ఫ్యామిలీ డాక్టర్ సేవలు



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్

ఐరాల: మండలంలోని బీరప్పచెరువలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. ఇంటికే పరిమితమైన రోగుల ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు శీతాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

యాదమరి: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో నిర్వహించే వైద్య సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి అనిల్‌కుమార్ నాయక్ కోరారు. మండలంలోని కొటాల గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో 104 వాహనం ద్వారా ఉచితంగా వైద్య సేవలు, బీపీ, షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం ప్రజలకు సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు.

ప్రతి రోగికి వైద్యసేవలు

గుడిపాల: ప్రతి ఇంటి ముంగిటకు వెళ్లి వైద్యసేవలు అందజేయనున్నట్లు బొమ్మసముద్రం ప్రాథమిక వైద్యాధికారి రష్మిత అన్నారు. పేయనపల్లె గ్రామంలో సోమవారం 104 వైద్య సేవలను గ్రామంలో అందజేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోనే ప్రతి ఇంటి ముంగిటకు వైద్య సేవలను అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం వైద్యరంగంలో అనేక మార్పులు తీసుకువచ్చిందన్నారు. అనంతరం 67 మంది రోగులకు బీపీ, షుగర్, గర్భవతులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ప్రియాంక, శివగామి, మనిమేఘ, భారతి పాల్గొన్నారు.

పురుషుల దినోత్సవం



సన్మానం చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు

యాదమరి: మండలంలోని కాశిరాళ్ల ఉన్నత పాఠశాలలో పురుషుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నవంబర్ 20న పురుషుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో హెచ్‌ఎం లలిత ఆధ్వర్యంలో పురుష ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయినులందరూ శాలువలు కప్పి, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా కల్యాణోత్సవం

నగరి: పట్టణ పరిధి కరకంఠేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్కందషష్ఠి వేడుకల్లో భాగంగా సోమవారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వార్ల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వల్లిదేవసేన సమేత సుబ్రమణ్య స్వామికి చందన, పంచామృతాభిషేకాలు చేసి పలురకాల హారతులిచ్చి సాయంత్రం కల్యాణోత్సవం జరిపించారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ర్యాంకర్స్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారని ర్యాంకర్స్ పాఠశాల కరస్పాండెంట్ ఏవీ.రమణారెడ్డి తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం విభాగాల్లో పోటీలు నిర్వహించారన్నారు. ఆ పోటీల్లో తమ పాఠశాలల విద్యార్థులు ప్రతిభచాటి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని తెలిపారు. అనంతరం ఆ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్ జయశ్రీ, విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

నూతన కోర్టు భవనంలో విద్యుత్ పనులు



నూతన కోర్టు వద్ద విద్యుత్ పనులు పరిశీలిస్తున్న జడ్జి, ట్రాన్స్‌కో అధికారులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనంలో విద్యుత్ పనులపై అధికారులు సమీక్షించారు. నిర్మాణం జరుగుతున్న భవనాల వద్ద సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్‌తో ట్రాన్స్‌కో అధికారులు పద్మనాభపిళ్లై, శేషాద్రిరెడ్డి చర్చించారు. కొత్త కోర్టు భవనంలో విద్యుత్ లోడ్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, విద్యుత్ తీగలపై మాట్లాడారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

కార్తిక దీప కాంతులు



బంగారుపాళెం: మొగిలి శివాలయం ఆవరణలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బంగారుపాళెం: మండలంలో ప్రసిద్ధి చెందిన మొగిలి శివాలయంలో సోమవారం దీపారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెలుగు కార్తిక మాసం మొదటి సోమవారం సందర్భంగా ఉదయం శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి వారికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. భక్తులు దీపాలు వెలిగించి శ్రీ మొగిలీశ్వర స్వామి, కామాక్షమ్మవారిని దర్శించుకున్నారు.

రాహుకేతు పూజలు

ఆలయం ఆవరణలో సోమవారం రాహుకేతు పూజలు నిర్వహించారు. రాహుకాల సమయంలో ప్రత్యేక పూజలు రాహు, కేతు, సర్పదోష నివారణ పూజలు చేపట్టారు.

కాణిపాకం శివాలయంలో..

కాణిపాకం (యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అనుబంధ ఆలయం అయిన శ్రీ మణికంఠేశ్వర స్వామి ఆలయంలో పిండిదీపాలు వెలిగించి పూజలు చేశారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయంలో మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు చేశారు.

మణికంఠేశ్వర ఆలయంలో..

ఐరాల: మండలంలోని మతంపల్లె మణికంఠేశ్వర ఆలయంలో సోమవారం మొదటి కార్తీక మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు వేదాంత్ ఆధ్వర్యంలో శివుడికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, వివిధ రకాల ఫలరసాలతో విశేష అభిషేకాలు జరిపించారు. మహిళలు ఆలయ ఆవరణలో పిండి ముగ్గులు వేసి, కార్తీక దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. అనంతరం ఉసిరి చెట్టు కింద నిమ్మపండు తొక్కల్లో నేతిదీపాలు వెలిగించారు.

భీమేశ్వరాలయంలో..

పూతలపట్టు: పరమశివుడికి అత్యంత ప్రియమైన మండలంలోని భీమేశ్వరాలయంలో భక్తులు శివునికి పూజలు నిర్వహించారు. తొలుత ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. మహిళలు వేకువజామునే ఆలయానికి చేరుకొని భక్తి పూర్వకంగా దీపాలను వెలింగించి, పూజలు చేశారు.

శివాలయంలో..

గుడిపాల: మండలంలోని 197రామాపురం, గొల్లపల్లె సమీపంలో ఉన్న శివాలయంలో అధికసంఖ్యలో మహిళలు కార్తిక దీపాలు వెలిగించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తిని చాటుకున్నారు.





కాణిపాకం: మణికంఠేశ్వర స్వామి ఆలయంలో.., గుడిపాల: దీపాలు వెలిగిస్తున్న మహిళలు



ఐరాల: విశేష పూజలు అందుకుంటున్న శివయ్య

కాలభైరేశ్వర స్వామి దేవస్థానంలో..

తవణంపల్లె: మండల కేంద్రంలోని శ్రీ కాళభైరేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో శ్రీకాళభైరేశ్వరునికి, శివలింగానికి, నందీశ్వరునికి అభిషేకం పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులు ఆలయంలోని నెల్లిచెట్టు, రావిచెట్టు, బిల్వ చెట్టుకు పూజలు చేసి దీపాధన చేశారు. పిండి దీపాలు వెలిగించారు.